నిష్కైతుకంగా ఒక పురుష పుంగవు డికి తనపై సానుభూతి పుట్టు కొచ్చిందంటే అరవిందకు నమ్మ కం ఎలా కలుగుతుంది ?

# ఇదిమరొక కథ



ప్రియమైన అరవింద!

సాయంకాలం మూడు గంటల బస్సుకే వస్తున్నాను బస్సు మీవూరు చేరుకొనేసరికి నాలుగు గంటల ప్రొద్దవుతుంది తప్పక ఆ బస్సులో నన్ను కలుసుకుంటావు కదూ ! సాయంత్రం ఆరింటికి ఎటూ హాస్టలు చేరుకోవాలి—రేపటిరోజు కళాశాల తెరచేరోజు మనమనుకున్న ప్రోగ్రాం మేరకు బస్సులో కల్సుకోవాలి తప్పితే నాపై ఒట్టేసుమా ! తప్పక కల్సుకుంటావుకదూ !

ఇట్లు,
మీ మనోరమ

వాలుకుర్చీలో కూర్చుండిన అరవింద ఉత్తరం చదవడం ముగించింది ఉత్తరం చేరకున్నా తాను ఎటూ తప్పకుండా ఆనాడు పోవాల్సిందే మరుదినం—కాలేజి 'ఓపెనింగ్ డే' అని కొట్టొచ్చినట్టు కేలండరు చూపిస్తూనే ఉంది

ఉదయంపూటనుండి "నేనూ వస్తా నక్కయ్యా' అంటూ తన చెల్లెలు రాధ సిద్ధమవుతోంది క్రితంరోజే అరవింద ప్రయాణానికి అనుమతించి ఆమెతండ్రి ఎటో పనిపైన వెళ్లాడు—

ఏకైక పుత్రిక చదువులతల్లి సరస్వతే అరవిందరూపంలో ఉంది అని అరవింద తల్లికో గట్టి నమ్మకం ఈదఫా కాలేజికి వెళ్లితే ఇంక రావడం అంటూ వేసంగి సెలవులకే—అందుకే జిలేబీలు వండుతూంది గంట మూడున్నర దాటుతున్నా జిలేబీల వంటకం పూర్తి కాలేదు అరవింద అరగంట తయారై జార్జెట్ చీరలో వెల్వెట్ జాకెట్‌లో మెరసిపోతోంది "నాకూ గాను తొరుగక్కయ్యా నేను వస్తాను" అంటూ—బేగ్‌లోని దుస్తులను పైకి లాగేస్తూ చిందర వందర చేస్తోంది రాధ—గంట నాలు గవుతూవున్నా అటువైపు అమ్మగారి పిండివంటకాలు పూర్తి కాకపోగా ఇటువైపు రాధ ప్రయాణనికి సర్దిన సామాను చిందర వందర చేస్తోంది చిరాకు వేసింది అరవిందకు

"అమ్మా నీ పిండివంటల కో నమస్కారం ! బస్సు వేళయింది తొందరగా తెమలనివ్వు !" అంది

"ఇదిగో పూర్తయింది ఆ పళ్లెంలో ఉండే జిలేబీలు తినవే" అనింది—మంచినీళ్లగ్లాసు పమిపంలో ఉంచుతూ—అరవింద మనస్సంతా మనోరమపైన్నే కేంద్రీకృతమైంది రెండు జిలేబీలు తిని మంచినీళ్ళు త్రాగి రాధకికూడా యిచ్చింది అరవింద

"వేళకు జవాన్నయినా ఇంటి దగ్గర ఉండనిస్తారా రాచకార్యాలు వెలగబెడుతున్నట్టు—జవానుతోసహా వెళ్లారాయన అమ్మాయి ఊరికి పోతూందని బస్సుదాకా దిగబెట్టవలసిన బాధ్యత తనపై




ఉందని విస్మరించడం—ఎంత అలసత్వం .... అసలు మగాళ్లే ఇంత" అని విసుక్కువింది, అరవింద తల్లి.

బజార్లోనూగా బస్సు ఆగుతుంది కదయ్యా అక్కడికి వెళ్లి నేనే బస్సు ఎక్కుతాను అని నంచి ఒకచేత్తో ట్రంకు మరియొకచేత్తో ఎత్తు కొని "ఈసారి వచ్చేటప్పుడు మా మంచి జవాను బొమ్మ తెస్తాగా" .... అని రాధను పిలిచి "అర

వింత భయముతో జవాబు చేసుకుంది.

"రాయ్ బోయ్‌మంటూ వేగంగా స్కూల్ పక్కాన్నుంచి బస్సు బజార్లో తాను బజార్లో వడివడిగా ఆ బస్సును సమీపించుకుంటుండగానే బస్సు కదిలి వెళ్తుతోంది. తాను ఎక్కవలసిన బస్సు తప్పిపోతే అంయలోనే మనోరమ వెళ్లిపోతుంది.

బస్సుస్టాప్ అక్కడికి మూడు ఫర్లాంగుల దూరంలో ఉంటుంది అక్కడికి వెళితే ఒకవేళ బస్సు అక్కడ ఏ పదిహేను నిమిషాలైనా ఆగవచ్చు. వడివడిగా కాళ్లు నడుస్తున్నాయి .... ఆ చేతిలో నంచి ఈ చేతిలో పెట్టె బస్సు స్టాపు చేరేసరికి బస్సు కదులుతోంది నిస్పృహతో బస్సుస్టాపులో కూర్చుండిపోయింది అరవింద.

ఇప్పుడేమిటి కర్తవ్యం అనే ప్రశ్న ఆమె క్వశ్చన్‌మార్కు ముఖంలో స్పష్టంగా దృగ్గోచర మవుతోంది. ఇంటికి తిరిగి వెళ్లడానికి మనస్కరించలేదు రేపు కాలేజి ఓపనింగ్ డే . తాను తప్పక పోవాలి . మనోరమ కార్యకలాపాల్లో తాను కలుగజేసుకోవాలి—ఈపాటికి తిరుపతి చేరుతూంటుంది మనోరమ

రవి అరుణారుణకాంతిపుంజాలతో అస్తమిస్తున్నాడు. ప్రస్తుతం తిరుపతికి వెళ్లే బస్సు లేదు. అల్లంతదూరంలో రైల్వేస్టేషను . . దాని కనతిదూరంలో .. రైల్వేలైను నానుకొని ఎత్తుగా ఉన్న స్తంభం రెక్కమాను వంగినవిషయాన్ని తెలియజేస్తూవుంది వెంటనే ఆమె "ట్రెయి నులో వెడితే సరిపోతుంది!" అనుకుని సామాను తీసుకొని రైల్వేస్టేషనువైపు వెళ్లింది.

దాదాపు మూడు ఫర్లాంగు లుంటుంది .. రైల్వేస్టేషన్—రెక్కమాను వంగిన దృశ్యంతో పాటు ... కొంతదూరంలో వస్తున్న రైలు కూత గూడా వినిపించింది పాదాలు చరచరా నడుస్తున్నాయ్ చేతులలో నుండి బేగ్, పెట్టె—భూమాతకేసి ఆకర్షింపబడుతూ ఆమెగమనాన్ని నిరోధిస్తూ భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని నిరూపిస్తున్నాయ్

వేగంగా నడవడంతోపాటు .. మోయలేనిభారం ... అరవింద తన కోమల బాహువల్లరితో ఆ వస్తుసముదాయాన్ని తీసుకొని పోతూ—అక్కడక్కడా దించుతూ . మరలా ఎత్తుకుంటూ పోతోంది


ఆవేళప్పుడు ఆ ప్రాంతంలో కూలివాడైనా ఎట్లా దొరుకుతారు ? ఎవరో ఒకవ్యక్తి వేగంగా నడచు కొంటూ వస్తున్నాడు అరవిందను సమీపించాడు. ఆమె వంక అవస్థను చూస్తున్నాడు పెట్టె వంక తిలకించి—అరుణకాంతిలో ఆమె అరచేతుల కెంపు వన్నెను అధిగమిస్తున్న రంగుని గమనించిన ఆ ఆగంతుకుడు—'మీ కభ్యంతరం లేకుంటే నేను పెట్టెను ఎత్తుకోనా ? నేనూ రైలుకే వస్తున్నాను !' .... అరవింద జవాబు చెప్పలేదు. కుడి పెట్టె బాగ్ తీసుకొని వెడుతూంది ఆ ఆగంతుకుడూ వెడుతున్నాడు

విశ్లేషించుకుంగానే ఈ పురుషుడు ... వాన్ని ... 

(46-వ పేజీ చూడండి)

యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.

# రూచి





సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును
హోటళ్ళలో వాడబడుచున్నది.
నానాకాస్మటిక్సు, విజయవాడ-2

## తెల్ల వెంట్రుకలుండవు

రంగులను చూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసన "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనమిచ్చును ఉన్మాదము తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొదిగా నెరసివుంటే ఒక సీసా రు 6 3 సీసాలు రు 15 సగము నెరసివుంటే ఒకసీసా రు 7 3 సీసాలు రు 18 పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు 8 లు 3 సీసాలు రు 20 లు పనిచేయకపోతే యిచ్చినవిషకృత పూర్తి సొమ్ము వాపసు చేయబడును కోరినవారికి పూచీ

INDRA AYURVED BHAVAN
P O Rajdhanwar (H Bagh)




దొంగలనుండి, క్రూరమృగములనుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాల ఉపయోగమైనది. ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది, తేలికైనది దీని పెద్ద శబ్దము, ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.

| | | | | |
|---|---|---|---|---|
| వెల | నెం | 333 | 444 | 555 |
| | రు | 6 | 8 | 13 |

25తూటాలు ఉచితం ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరుకేసు రు. 4 పోస్టేజి రు 2. లైసెన్సు అనవసరం ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగు ఉచితం

BHARAT COMMERCIAL STORES
P.B 63, (PAP) JULLUNDUR CITY

# ఇది ప రో: కథ

(17-వ పేజీ తరువాయి)

భరితం అతని ఆలోచనే, ఒకవేళ ఎందుకు కాగూడదు కొత్తవారితో పరిచయం పెట్టుకోవడం ఇంతకూ తనపని కాదుగా ?

రైలు బ్రహ్మరాక్షసిలా పొలికేక వేసుకొంటూ వస్తూన్నది—కొన్ని క్షణాల్లో రైలు స్టేషన్‌లో ఆగబోతోంది

మరలా భారంతో సతమత మౌతూ పెట్టె నంచీ నేలపైన పెట్టింది అరవింద నలిగిన అరచేతులు బాగా ఎరుపెక్కినవి చేతులను చూచుకొంటూ స్టేషనుకళ్ళే చూస్తూ నిట్టూరుస్తూ మరలా పెట్టె, బేగ్ ఎత్తుకుండే ప్రయత్నంలో ఉండడం అతడీసారి చూడలేకపోయాడు అటువైపు ట్రెయిన్ టయి మవుతోంది ఈసారి అరవింద అనుజ్ఞకు ఎదురు చూడలేదీ పురుష పుంగవుడు అమాంతం ఆపెట్టె తీసుకొని "బేగ్ మాత్రం మీరు తీసుకొని వడిగా నడవండి లేకుంటే ట్రెయి నందదు మరి మీ ప్రయాణం ఎక్కడి వరకు ?" ప్రశ్నించాడు అతడు—"తిరుపతికి, సాయంత్రం ఈపాటికే కాలేజీ హాస్టలు చేరుకోవలసిన నాకు బస్సు తప్పడంవల్ల ట్రెయినులో వెళ్ళవలసి వచ్చింది" అన్నది అరవింద 'నేను తిరుపతికే వస్తున్నాను' అంటూ వడివడిగా ముందుగా వెళ్ళి స్టేషన్ చేరాడతడు అరవింద ప్లాటుఫారంపై అడుగుపెట్టెటప్పటికే స్టేషన్‌లో ఆగిన ట్రెయిను కదలబారుతోంది ఆ సమయానికే రెండు టికట్లతో సమీపించాడు అతడు "ఎక్కండి ట్రెయిను మూవ్ అవుతోంది" అన్నాడు

ఇరువురూ ఎక్కారు ఆ కంపార్ట్‌మెంటులో ఇంకెవరూ లేరు ట్రెయిను కదిలింది కిటికీలలోనుండి గాలి రివ్వు రివ్వున లోనికి వీవసాగింది రివ్వురివ్వున తిరిగిపోతూ కాలచక్రంలా కదలిపోతూన్న పంకా నాపి సుఖోపవిష్టు డయ్యాడు ఆ పురుష పుంగవుడు లైట్ల వెలుతురులో ఈసారి బాగా అగుపిస్తున్నాడు ఆ నూతనుడు.

పాతికేండ్ల వయసు వంకరటింకర్లుగా ఉంది క్రాపు, వల్చటి సిల్కు జుబ్బా పంచకట్టు

తాను ఓ నెరజవ్వని—ఆల కాలేజీలో చదివే నవ నాగరికతాగంధ సంధాయిని—

ఇంకేమన్నా ఉందా ? ఇరువురే యీ పెట్టెలో కూర్చున్నాం—ఏమిటేమిటో ఆలోచనల తాలూకు విషవలయాల్లో ఆమె మనస్సు ఊగిసలాడుతోంది

"ఇందండి టిక్కెట్టు ఖరీదు" అన్నది అరవింద "పనిలేదులెండి" అంటున్నాడు ఆ క్రొత్తవాడు 'ఫరవాలేదు తీసుకోండి' అని ఇచ్చింది తీసుకొన్నాడు

మౌన సముద్రం ఇరువురుని ఆవరించుకొనింది తలపుల మెలపుల్లో మెదిలిన భావాలు—వెండితెర ముందు తిరిగిపోయే ఫిల్ములా ఏవేవో దృశ్యాలు మెదలినవై అరవింద బుర్రలో

కాలేజి ప్రాంగణంలోనుండి ఏ సినిమాకో షికారుకో వెళ్ళాలన్నా చంద్రబింబాన్ని కబళించే రాహు కేతువుల్లా వెనువెంటపడి మంచీ చెడ్డ అనేది అణువంతైనా ఆలోచింపక ! పిల్లి కూతలు వెకిలి చేష్టలు చేస్తూ అన్యాపదేశంగా కాలేజీ అమ్మాయిల నుద్దేశించి తమ మిత్రులతో సంభాషిస్తూండడం నేటి కాలేజికుర్రాళ్లకు ఓ తృప్తి కాబోలు అసలు మగవారంతా యింతే పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటం అన్నట్టు అనిపించేది ఆ కాలేజి విద్యార్థులు తమ వెంటబడినపుడు

నాగరికత సంస్కారంతోపాటు ఉన్నత విద్యాభ్యాసానికి యిదేనా ఫలితం ! నూటికి తొంభై తొమ్మిది మగరాయళ్లలో—స్త్రీలంటే బానిసల్లాగా జీవంలేని పరిచారికల్లాగా తమ సౌఖ్యంకోసం ఉపయోగించుకొన జూస్తుంది పురుషజాతి

అమాయకులైన అమ్మాయిలు యిక వారి వల్లో పడ్డారా ! యింక సాలె గూటిలో తగులు కొన్న ఈగల చందమే—యిహపరాలకు దూరులై పోతూంటారు పతితలై పలవింపవలసి వస్తూంటుంది—చల్లగా మెల్లగా జారుకుంటారు ఆ మగరాయళ్ళు

జీవితంలో ఒడిదుడుకులనే సంద్రంలో సుడిగుండాలై జీవన నౌకను ముంచివేయడ మనేది—యీనాటి కాలేజీ కుర్రాళ్లల్లో ఒక కార్యక్రమం!

ప్రశాంతంగా కూర్చున్న అతని మోములోని ప్రసాదగుణం—మౌనతలోని నమ్రత చూచి—పోనీ అందరు పురుషులు అలాంటివారే అవుతారని ఎందు కనుకోవాలి ? ఉన్న ఒక్క శాతంలోనికి యీ వ్యక్తి చేరతాడేమో !

ఏమో ? నిస్వార్థంగా తన పెట్టెనెందు కెత్తుకొనుంటాడు తను అబల అసహాయబాధ పడతా వుంటే చూచి ఓర్వలేని సుతిమెత్తని మనసు—అందుకు కారణమైనా అయి ఉండవచ్చు !

కానీ—అంతరంగంలో ఏదో వ్యాజం పెట్టుకొని పైకి సహాయం చేస్తూ అవకాశాన్ని వినియోగించుకొనే—శకునులు— దుశ్శాసనులు—యెందరుండరీ యిలాతలంలో

ఈమాటు ఆమె ఆలోచనలలో మునిగి తేలుతూ కొంటూ— కిటికీలోనుండి చూస్తోంది రైలు వేగంగా—వెళుతోంది

కారుమేఘాలు విలయతాండవం త్రొక్కుతూ—గగనవీధిలో—గుములు గుములుగా బయలుదేరి అన్ని గుములు ఒక్కటి కాగా కనుచూపుమేర దూరమూ ఆకాశమంతా మేఘావృతమై గాఢాంధకారమైపోయింది నక్షత్రాల పొలకువైనా అగుపించడం లేదు కిటికీలోనుండి చూస్తూంటే కంటికి యేదీ గోచరింపకుండా ఒక్కటే ప్రగాఢమైన గాఢాంధకారం ! వర్షం జోరుగా వర్షింపదొడగింది రైల్లో మాత్రం—దీపాల వెలుగు బయట ఏకధారగా వర్షం ! చీకటిని చీల్చుకొని—జియ్ జియ్‌మని వెడుతోంది రైలు

ఎంత భయంకరమైన కాళరాత్రి—ఈ రాత్రిలో —యీ పురుష పుంగవుని ముందు తను మరీ

ఇక చెప్పేదేవా అశ్వాదారానికి పోతానుకుంటే ... మరి గతేమిటి తన హృదయంలోను గాఢాంధకారం అలుముకొన్నది అతడు నిర్వికారంగానే ఏదో ఆంధ్ర వారపత్రిక కాబోలు చదువుతూన్నట్టుంది —ఏమో అతని అంతరంగం అట్టడుగుటి తలపుల అలలు తనకేం తెలుసు తను సహాయం చేయడంలో ఏదో వ్యాజం — నిబిడీకృతమై ఉంటే యిదడిపాటికి ఈ పూటకు — పూరుకోడు—తను యిప్పుడు బండి ఆపద్బాంధవా ! అనుకొన్నది—

బస్సులో పయనించి సాయంత్రం అయిదున్నరకే హాస్టలు చేరుకోవలసిన తను ఈ గాఢాంధకారంలో—ఈ నీరవ నిశ్శబ్ద కాళరాత్రిలో యీ అపరిచితునితో ప్రయాణం చేయాల్సి వచ్చింది

ట్రెయిను దిగి—తిరుపతిలో తానెట్లా హాస్టలు చేరుకొంటుంది అప్పటికి దాదాపు పదకొండు గంటలు అవుతోంది ఒంటరిగా నడచి వెళ్లడానికి వీలుపడదు రిక్షా, జట్కా వగైరాలు పెట్టుకుంటే అమ్మో రాత్రి పదకొండు గంటలప్పుడు ఒంటరిగా రిక్షాలోగాని, జట్కాలో గాని ఊరికి అవతల ఉండే హాస్టలు చేరుకోవడమే

మారుమూలలకు రిక్షాలు, జట్కాలు తోలి దారులు తప్పించి సర్వస్వం దోచుకొని వదలి పెడతారటగా ఈ రిక్షావాలాలు, జట్కావాలాలూ ! తనకీ సంగతి ఎన్నోమార్లు మనోరమ చెప్పింది

కిటికీలోనుండి చూస్తోంది అరవింద చూస్తూండగానే యిట్టే వర్షం కురియడం ఆగింది మరికొంతసేపట్లో గాఢాంధకారాన్ని సృష్టించిన మేఘాలు పటాపంచలైపోయినవి పండు వెన్నెలలో ప్రకృతి మిలమిలా తళతళా మెరిసి పోతోంది

అరవింద హృదయాకాశంలోని సందేహాలతలు సమూలంగా ఛేదింపబడినట్లు గాఢాంధకారం అంతరించి — జాబిల్లి ఉదయించింది నక్షత్రాలమధ్య చంద్రుడు ఎంతో మనోహరంగా ఉన్నాడు. అమృతాంశుని కిరణాలు సోకినంత యింకా హృదయానికి భారం .. ఎలా ఉంటుంది అరవింద హృదయం తేలికపడింది . ఏమో ... ఎంతోమంది మంచివారి ప్రపంచంలో ఎందు కుండరు అలాటివారి కోవకు చెందినా ఓ పురుషపుంగవుడు లేకుంటే తనవని యీపాటికి యేంగాను తననుకున్నట్టు వ్యాజపూరితంగా సాయంచేసిన ఆగంతకుడు కాడీతడు

అతనివైపు చూస్తూ 'మీకు కృతజ్ఞురాలిని .. మీరు పెట్టె తీసుకుని ఉండకపోతే నేను రైలు అందుకోలేకపోయేదాన్ని పైగా టిక్కట్టు కూడా తొందరగా కొనితెచ్చారు పదింటికి కాలేజీ హాస్టలు చేరుకోవలసిన నేను యీలా రైల్లో పయనించి హాస్టలు చేరుకునేందికి ఏ పదకొండు గంటలో అయ్యేట్టుంది ' నిట్టూర్చింది ఒక్క దరహాసం అతని మోములోనుండి భాసించింది

'ఆ పత్రిక కొంచం యిలా యివ్వండి' అని అడిగి తీసుకొన్నది అరవింద ముఖచిత్రం మొదలు చివరి అట్టదాకా పేజీలు తిరగవేస్తూ ఉన్నది పిండివంటల శీర్షిక చదువుతోంది మైసూరుపాకు ఎలా చేసేది అందులో వివరంగా వ్రాయబడి ఉంది తన తల్లికి 'స్వీట్సం'టే' బలే యిష్టం ఆమెకుమాత్రమే యేం ? తాను మాత్రం ఆ విషయంలో తక్కువ తిన్నదేం కాదు. ఈ పిండివంట చేసే క్రమం తన డైరీలో నమోదు చేసుకుని అవతల సెలవుల్లో యింటికి పోయినప్పుడు చెబితే బలే పసందుగా తయారుచేసి పెడుతుంది అమ్మ రాధతో కలిసి లక్షణంగా ఫలహారాలు తినొచ్చు ఆలోచనంతోపాటే జిహ్వాపై లాలాజలం అప్రయత్నంగా ఊరి అప్పటికే నోట్లో ఆ మధురపదార్థం ఉన్నట్లు దానిని ఆరగించే ప్రయత్నానికి లాలాజలం సంసిద్ధపడినట్లు తోస్తోంది

ఆలోచనలే గాని నోటిలో లేని మైసూరు పాకుకే ఊరడమా ? తమాయించుకొని మనస్సు నిదానించు అమ్మ వండిపెట్టినంక సెలవుల్లో తిందువుగాని అని ఓదార్చు చెప్పుకొని డైరీ తీసుకొంది తన జాకెట్‌కు తగిలించుకో నుండాలి కాబోలు వెతికింది పేనా లేదు తెల్ల ముఖం వేసింది రాధ వచ్చేప్పుడు పేనా తీసి అమాయికంగా దాంతో ఆడుకోడానికి ప్రయత్నించిందేమో ఉండవచ్చు

“కావలిస్తే తీసుకోండి” అని తన పేనా యిచ్చాడతడు అది చాలా ఖరీదైనది

డైరీలో మైసూరుపాకు చేసే పద్ధతి వ్రాసుకొంటోంది జాబిల్లి కిటికీలోనుండి తొంగి చూస్తున్నాడు పేనా మెల్లగా చల్లగా మంచివాని హృదయంవలె ఒడుదుడుకులు లేకుండా నిర్మలంగా వ్రాస్తోంది వ్రాయడం ముగించి మామూలు వాడుక మేరకు జాకెట్టుకు చెక్కుకుంది మరలా తన వ్రాతను ఓసారి చదువుకొని సంతృప్తితో డైరీ సంచిలో ఉంచింది

ట్రెయిను అక్కడక్కడా పది నిముషాలు స్టేషన్లలో ఆగుతూ వెడుతోంది తుదకు తిరుపతి తూర్పు రైల్వేస్టేషను చేరుకొనబోతోంది

ఈవేళప్పుడు తను ట్రెయిను దిగి ఎప్పటికి వెళ్లడం నడిచిపోవాలంటే కాలేజీ హాస్టలుకు దాదాపు రెండున్నరమైళ్లు తాను ఒంటరిగా పదకొండు గంటలప్పుడు ఎలా వెళుతుంది ఊరి నుండి దాదాపు ఒకమైలు కారుచీకటిలో పోవాలి. జాబిల్లి కాస్త అస్తమించా డప్పటికి

మరి ట్రెయిను దిగి రిక్షానో, జట్కానో పెట్టించుక వెళదామంటే ఊరు వదలి చీకటి కోణాల్లోకి వెళ్లిగాని కాలేజీ హాస్టలు చేరబోండు తను ఇంతలో 'అమ్మో ! రిక్షావాలాలు, జట్కావాలాలూ ఒంటరిగాఉన్న స్త్రీలను తప్పుదారుల పట్టించి ఏదైన ఒంటిపై నున్న నగలను తుదకు మానాన్ని, ప్రాణాన్ని కూడా తీసివేస్తారట !'— ఇలాంటి కథలు ఎన్నో కొల్లగానే వినిపించింది మనోరమ తన కిదివరకే

స్టేషన్ రావడమేగాని, వచ్చిందన్న సంతోషం అరవిందకు లేదు. బ్రహ్మరాక్షసిలా రైలు పాలికేక వేసుకొంటూ ప్లాటుఫారంపై ఆగింది

“వచ్చారా బాబూ !” అంటూ బండివాడు కాబోలు—కిటికీలోనికి చూచాడు “వచ్చాను అప్పన్నా యిదో మన సామానుతోపాటు .. యీవిడ పెట్టె, బేగ్ కూడా బండిలో పెట్టించు” ఉత్తర్వు జారీచేశాడు అతడు

ఏమిటి ? మరి ఆశ్చర్యం ! తన యింగితం లేకనే తన్నోమాటైనా అడక్కనే తన బేగ్గు .. పెట్టె . తీయించి అతని వస్తువులతోపాటు




మీరేనా ఫామిలీప్లానింగ్ ఆఫీసర్ గారి పిల్లలు ?

బండిలో పెట్టుకుంటున్నారు. కొంపతీసి యిత డెవడో దేశాంతకుడులా ఉన్నాడు ... తీరా నన్ను నా లగేజితోపాటు ఎక్కడికి తీసుకొని వెడతాడో? ఏం కొంప ముణుగుతుందో ? . ఆలోచనలో పడిందే గాని కాళ్ళు మెల్లగా నడవసాగినై ప్లాటు ఫారంపై అతన్ననుగమిస్తూ నడిచింది రైల్వే స్టేషన్ దాటగానే ఒంటెద్దు బండి సిద్ధంగా ఉంది

నా సామాను ఎందుకు తీసి్తారనిగాని నేను బండిలో మీతో రాను గాని నిరాకరించేంత ధైర్యము లేకపోయింది అలా అని నిరాకరించి తాను ఒంటరిగా ఎక్కడికి వెళ్లడం ఆ అపరాత్రిలో—రిక్షాలో—అంత దూరం ఒంటరిగా తాను వెళ్లే ధైర్యం లేదు ఒంటరిగా స్టేషన్లో గడపదాలదు దొంగకు తేలు కుట్టినట్లయింది అరవింద పని

"ఎక్కండి బండి" అన్న అతడి మాటలకు తింత సాహసం అనుకొంటూనే గత్యంతరంలేక ఎక్కి కూర్చుండినది సదయ హృదయుడు కాక పోతే తానొక్కతే అర్ధాంగి ఒంటరిగా యింత దూరం అతనితో పయనిస్తే తనకేమీ కీడు మూడ నున్నదు యిప్పుడు మాత్రమేం కొంప మునిగింది. అనే తలంపు ఒకవైపు—

బాగా నమ్మించి — వంచించే ధోరణేమున్నా యిదేమో అన్న అనుమానం .... వాదోపవాదాలు చేస్తూ, రొదచేస్తూ తన మానసాంబుధిలోనే ఒక పెనుతుఫాను లేపివైచింది

ఆలోచనల అల్లకల్లోలాలతో "ఇటుపై నా గతేమి" అని వితర్కించుకొంటూ తన గమ్య స్థానమేమిటో — యీ రాత్రికి—యీ క్రొత్త వాడు అతనింటికి తీసుకొని వెడితే—వాళ్ళ వాళ్ళు ఏమని భావిస్తారో! లేక యిత డెక్కడికి యింతకూ ....తీసుక వెడతాడో ?

విద్యుద్దీపాల వెలుగులో తిరుపతి పట్టణం వీధుల్లో పయనించి పోతూన్నది ఒంటెద్దు బండి! లోపండి వీధివైపైనా చూడకుండా, కదలకుండా, మెదలకుండా కూర్చున్నది అరవింద అక్కడ వీధి మలుపులో బండిని ఆపమని చెప్పి "అప్పన్నా .. యింక నేను దిగి వెడతాను. యీ అమ్మాయిని కాలేజి హాస్టల్లో దిగబెట్టరా" అని బండి దిగి "వస్తానండి నమస్తే" అని వెళ్లే ప్రయత్నంలో ఉండే అతడికి ప్రతినమస్కారం చేయకుండా ఉండలేకపోయింది అతడు కదలిపోతున్నాడు బండి కాలేజి హాస్టలుకేసి వెడుతోంది

"అమ్మగోరూ చూచారా బాబుగోరు ఎంత మంచోరో అతగాడు నడిచివెళ్లి మీకు బండి పంపాడు" చాలా మంచోడండీ అమ్మగోరూ" అంటూ వడిగా బండి నడుపసాగేడు

ఔను, చాలా మంచివాడే తన భావాంబరంలో అపోహలతోనే పుట్టిన పెనుతుఫాను వట్టి అపోహ గానే యిట్టే తేలిపోయింది

ఎంత నిర్వ్యాజమైన మైత్రి కష్టం చూచి సహించలేని హృదయం సహాయంచేసే మత త్త్వం ఎదుటి వ్యక్తి వ్యక్తిత్వాన్ని మన్నించేంత సంస్కారం—యితనిలో మూర్తీభవించినై

ఎంతమంది మంచివారు మగవారిలోను ఉండరు తమా, తన కాలేజీ అమ్మాయిల్లో తన స్నేహితు

## ఇది మరొక కథ

రాండ్రు కొందరు అనుకొన్నంత సంస్కారహీనులే అందరూ ఉండరు

మంచివారు మగవారిలోనూ ఉంటారు స్త్రీలలోను ఉంటారు—చెడువారు కూడా యిరు తెరగుల్లో ఉంటారు తానెంత పొరబాటు పడ్డది ? ఎంత భ్రమపడింది ?

తన భ్రమలు పటాపంచలు కాగా హృదయం తేలికపడింది

బండి కాలేజి గుమ్మంవద్ద ఆగింది అప్పుట ఘూర్ఖావాడు పహారా యిస్తున్నాడు అక్కడే బండి ఆపి బండిని చూస్తూ ఉండమని ఘూర్ఖావానికి చెప్పి అరవింద సంచీ తీసుకొంది అప్పన్న పెట్టె తీసుకొన్నాడు గదిని సమీపించేకుందికి అప్పటికి పదకొండున్నర కావస్తున్నా మనోరమ "మగవారి నిలా నమ్మరాదే చెలీ" అని కూని రాగాలు

---

భార్య :- ఏమండీ! మీారు నాకు చంద్రహారం తప్పకుండా చేయించాలి. తర్వాత మనం పొదుపుచేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నించాలండి.

భర్త:- నీ ఆఖరికోరిక తప్పక తీరుస్తాను నా ఖర్చులన్నీ సరిపోయాక.

యస్. కాశీ విశ్వేశ్వరరాజు (కాకినాడ)

---

తీస్తున్నది పెట్టె గదిలో ఉంచి "వస్తానమ్మ గోరూ అంటూ" అప్పన్న వెళ్లాడు

"ఏమిటే యీవేళ—ప్రెయినులో వచ్చావా ? బస్సు తప్పింది కాబోలు" పాడే పాటనాపి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నది మనోరమ "ఆ సంగతి మరలా చెప్తాగాని, మగవారిని గూర్చి నమ్మరా దంటూ అదేంటే పాట పాడుతున్నావు ఏంటే ? వారిలో మంచివా రుండరా దంటావా ?" "ఓహో — ఎప్పుడు గ్రహించావు జలజాక్షీ

ఈ నగ్నసత్యాన్ని పురుషుల మాటలు గట్టి నీటి మూటలు వారి అంతరంగం ఒక మృగ తృష్ణ అని నీకింకా తెలిసిరాలేదు కాబోలు" అన్నది మనోరమ "అలా అనుకోకు" అంటూన్న అరవిందను చూస్తూ, "పోనీ, యీ పేనా ఎప్పుడు కొన్నావే ? చాలా బాగుంది" అన్నది మనోరమ అరవింద వెంటనే తడిమి చూచుకొని ఉండవే వస్తానంటూ వడివడిగా అడుగు లేసుకొంటూ బిడిముడి తడబడగ నెలత ఘూర్ఖావాణ్ణి చేరి "బండివాడు వెళ్లాడా" అని అడిగింది.

అప్పుడే వెళ్లాడని వాడు సమాధానం చెప్పాడు.

అడుగులో అడుగు వేసుకొంటూ గజగమనంతో, భారమైన హృదయంతో గది చేరుకొంది ఏమి జరిగిందేమిటి ? అన్న మనోరమకు జరిగిన సంగతి చెప్పి — అతడి అడ్రస్సైనా తెలియలేదు ! అతడే మనుకుంటాడో యింత సాయం చేసినందుకు అతని పేనా పొరబాటుగా తేవడమా ? ఎలాగా దాన్ని చేర్చడం ?

"చేర్చుకుంటే పోనీవే నీవేమో అంటున్నావు గదా మగవారి మనసులు చాలా మంచివని మగవారి మంచిమనసులకు తార్కాణగా యీ కలం నీకు మిగిలిపోయింది" అనే మనోరమతో, పోవే వేళాకోళం చేసింది చాలు అంటూ భారమైన హృదయంతో తల వంచింది అరవింద

* * *

చదువులు పూర్తి అయినాయి — ఎవరి ఇండ్లు వాళ్ళు చేరుకొన్నారు మనోరమనుండి అరవిందకు ఒక శుభలేఖ అందినది ఫలానాదినం చిరుతానూరులో తన పెండ్లి మిస్టర్ శ్యామసుందరరావు గారితో జరుగుతోందని — దాని సారాంశం ఫలితం వారం తిరుగకుండగనే పెండ్లిపీటలపైన తన స్నేహితురాలిని, శ్యామసుందరరావుగారిని చూచింది చిరుతానూరులో అరవింద

ఆశ్చర్యం — తన కన్నులను తానే నమ్మలేక పోయింది ఆనాడు తన్ను సానునయంగా హాస్టలు చేర్చిన పురుషపుంగవుడే యీతడు — సాక్ష్యం యిస్తూ అతను మర్చిపోయిన కలం — చిరునవ్వులు చిందిస్తూన్నట్టుంది తనవద్దే వెంటనే బజారులోకి వెళ్లి దానికి నమూనా మరొకటి కొన్నది రెండూ కల్యాణమంటపంలో వధూవరులకు చదివించింది

విడిదిలో ఆ బహూకృతులను చూసుకొంటున్న వధూవరులు ఆశ్చర్యంలో మునిగిపోయారు ఆ పేనా . తన ఆనాటి రైలు ప్రయాణాన్ని శ్యామసుందర రావునకు జ్ఞప్తికి తెప్పిస్తూన్నది

"పొరబాటుగా ఆనాడు మరచి మీ పేనా తెచ్చానండి—మీ యడ్రసు తెలియనందున తిరిగి పంపలేక పోయాను—క్షమించండి" అంది అరవింద లోనికి అడుగెట్టుతూ

"రావే ఓహో పోవే . పేనా దొంగా! చూచారటండీ పేనాదొంగ మగవాళ్ల మంచి హృదయ్యానికి తార్కాణ అయిన ఆ పేనా మగవాళ్లకే తిరిగి యిస్తావటే" అని వెక్కిరించింది మనోరమ "పోవే, ఎవరి హృదయం మంచిదో వారే నీకు బహూకృతిగ లభిస్తుంటే, వారి పేనా వారికి చేరడంలో లోపమేముంది —

"పోనీ మా స్నేహితురాలు మనోరమతోడి యీ పార్కరు పేనాలూను మీకే బహుమతండీ" అనింది అరవింద

ఈ పేనాలు మాత్రమే కావు బహూకృతులు — ఈ మనోరమే ఓ గొప్ప బహూకృతి" అన్నాడు శ్యామసుందరరావు

స్నేహితురాండ్రు నవ్వకుండా ఉండలేకపోయారు, వారి ముఖ చంద్రులలోనుండి నవ్వులనే జ్యోత్స్నలు, గుంపులు గుంపులుగా నిర్గమించి గదిని ప్రకాశవంతం చేయసాగినై ! ★